SET-II

# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016 - 2017
## ద్వితీయ భాష - తెలుగు
## పార్టు - ఎ & బి

**తరగతి : 7)** **(గరిష్ఠ మార్కులు : 80)** **(సమయం : 2.45 గం॥**

---

**మార్కులు: 60** **పార్టు - ఎ**

**విద్యార్థులకు సూచనలు :**

1) విద్యార్థులు ప్రశ్నాపత్రం చదువుకోవడానికి 15 ని॥లు సమయం ఇవ్వాలి.
2) విద్యార్థి విభాగం - ఎ కి సంబంధించిన జవాబులు నిర్దేశించిన సమాధానపత్రంలో రాయాలి.
3) విభాగం - బి కి సంబంధించిన జవాబులు అదే సమాధానపత్రంలోనే రాసి, విభాగం - ఎ సమాధానపత్రానికి జతచేసి ఇవ్వవలెను.
4) విభాగం - బి కి సంబంధించిన జవాబులు, విభాగం - ఎ సమాధాన పత్రంలో రాసినట్లయితే మార్కులు ఇవ్వబడవు.

* * *

*I. <u>అవగాహన - ప్రతిస్పందన</u> : (20 మార్కులు)*

*1. క్రింది పేరా చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి. 5×1=5*

శిష్యుల దగ్గర అంత డబ్బు లేదు. ఇక్కడ కొందరు ఉండి, మరికొందరు ఇంటికి పోయి డబ్బు తేవాలని నిర్ణయించుకున్నారు. ఇంటికి పరుగున పోయి లక్ష్మీదేవమ్మ గారికి గుర్రం సంగతి చెప్పారు. చాలా మంచి గుర్రం. గురువు గారు స్వారీ చేయడానికి బాగుంటుందని అమ్మగార్ని ఒప్పించారు. ఆమెకు కూడా భర్త గుర్రం మీద దర్జాగా ప్రక్క గ్రామాలకు వెళ్ళి వస్తే ఎంతో గౌరవంగా ఉంటుందని మనసులో ఉంది. ఆరు వందల వరహాలు ఇచ్చింది.

అ) శిష్యులకు డబ్బు ఎందుకు అవసరమైంది ?

ఆ) లక్ష్మీదేవమ్మ గారికి దేని సంగతి చెప్పారు?

ఇ) లక్ష్మీదేవమ్మ గారికి గుర్రం గురించి శిష్యులు ఏమని చెప్పి ఒప్పించారు?

ఈ) లక్ష్మీదేవమ్మ గుర్రం గురించి మనసులో ఏముంది?

ఉ) గుర్రం కొనడానికి ఆమె ఎంత ఇచ్చింది?

www.gsmaths.in

***2. క్రింది అపరిచిత గద్యం చదవండి. ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.***

***5×1=5***

లక్కవరం అనే గ్రామంలో రాజయ్య అనే వర్తకుడు ఉండేవాడు. అతను చాలా పిసినారి. ఎవరికీ ఏదీ దానంచేసేవాడు కాదు. ఒకసారి వరహాలతో నిండిన సంచి పోగొట్టుకున్నాడు. చాలా బాధపడ్డాడు. సరిగా నిద్రపట్టేదికాదు. ఏ పనిలోఉన్నా వరహాల సంచి పోయిన విషయం గుర్తుకువచ్చేది. చివరకు రాజుగారికి తన బాధచెప్పుకున్నాడు.

అ) రాజయ్య మనస్తత్వం ఎలాంటిది? ( )

1. పిసినారి 2. మంచివాడు 3. కోపిష్టి 4. సాధువు

ఆ) రాజయ్య ఏమి పోగొట్టుకున్నాడు? ( )

1. బంగారం 2. వరహాల సంచి 3. డబ్బు 4. వెండి

ఇ) లక్కవరం గ్రామంలో ఎవరు ఉండేవారు? ( )

1. రాజు 2. వరహాలసంచి 3. రాజయ్య 4. రామయ్య

ఈ) రాజయ్యకు ఏ పనిలో ఉన్నా ఏమి గుర్తుకొచ్చేది? ( )

1. పిసినారితనం 2. బాధపడటం

3. సంచి పోగొట్టుకోవడం 4. డబ్బు దొరకడం

ఉ) రాజయ్య చివరకు ఏమి చేశాడు? ( )

1. రాజుకు చెప్పాడు 2. చెట్టుకు చెప్పాడు

3. ఏడ్చాడు 4. మిత్రునికి చెప్పాడు

**3. క్రింది గేయం చదివి, భావం రాయండి.** ***1×5=5***

భారతదేశం ఒకటే ఇల్లు
భారత మాతకు మీరే కళ్ళు
జాతి పతాకం పైకెగరేసి
జాతి గౌరవం కాపాడండి
బడిలో, బయటా అంతా కలిసి
భారతీయులై మెలగండి
పిల్లల్లారా ! పాపల్లారా !
రేపటి భారత పౌరుల్లారా !

www.gsrmaths.in

**4. క్రింది పద్యము చదివి, ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.** **5×1=5**

దొరలు దోచలేరు దొంగలెత్తుక పోరు
భ్రాతృ జనము వచ్చి పంచుకోరు
విశ్వవర్ధనంబు విద్యా ధనంబురా
లలిత సుగుణజాల తెలుగు బాల

**ప్రశ్నలు :**

అ) విశ్వ వర్ధనంబు అయిన ధనము ఏది ? ( )

1) విద్యాధనము 2) భాతృధనము

3) విశ్వవర్ధనము 4) తెలుగు దనము

ఆ) దొంగలెత్తుకొని పోనిదేది? ( )

1) ధనం 2) బంగారం

3) విద్య 4) ఆహారం

ఇ) దొరలు దోచలేనిది ఏది? ( )

1) లలిత 2) తెలుగుబాల

3) భ్రాతృజనము 4) విద్య

ఈ) విద్యను ఎవరు వచ్చి వాటాలు పంచుకోరు. ( )

1) భ్రాతృజనము 2) బంధువులు

3) దొరలు 4) తెలుగువారు

ఉ) ఈ పద్యం ఏమని సంబోధిస్తున్నది ? ( )

1) దొరలారా ! 2) దొంగలారా !

3) తెలుగుబాల ! 4) విద్యార్థులారా !

**II. <u>వ్యక్తీకరణ – సృజనాత్మకత</u> : (40 మార్కులు)**

**క్రింది ప్రశ్నలకు 5 వాక్యాల్లో సమాధానాలు వ్రాయండి.** **6×3=18**

5. బీర్బల్ గురించి 5 వాక్యాలు రాయండి ?

6. మానస స్నేహితులు వ్యాయసాన్ని ఎప్పుడెప్పుడు చేసుకుంటామని చెప్పారు ?

www.gsmaths.in

7. ‘అడవి తల్లి బావురంటోంది. ఆదుకొమ్మని వేడుకుంటోంది.” అని కవి ఎందుకన్నాడు?

దీని ద్వారా మీరేం గ్రహించారు ?

8. కొండపల్లి బొమ్మలు ఎలా తయారౌతాయి ?

9. చేపను చూసి మల్లయ్య ఎందుకు ఆశ్చర్యపోయాడు?

10. శిష్యుల మధ్య గొడవ ఎందుకు జరిగింది?

***క్రింది ప్రశ్నలలో ఒకదానికి 10 వాక్యాల్లో జవాబు రాయండి. 1×6=6***

11. అడవికి అందాన్నిచ్చేవేవో రాయండి?

12. చీమల గొప్పతనాన్ని కవి గేయంలో ఏమని చెప్పాడు ?

***క్రింది ప్రశ్నలలో ఒకదానికి 10 వాక్యాల్లో జవాబు రాయండి. 1×6=6***

13. ‘చుక్కల లెక్క’ కథను సొంతమాటల్లో రాయండి.

14. ఆకుకూరతో పప్పు చేయడానికి కావలసిన పదార్థాలేమిటి? తయారుచేసే విధానం రాయండి ?

***క్రింది ప్రశ్నలలో ఒకదానికి సృజనాత్మకంగా జవాబులు రాయండి. 1×5=5***

15. “పిల్లల్లారా ! పాపల్లారా !” గేయం ద్వారా మీరు గ్రహించిన విషయాలను ఒక వ్యాసంలా రాయండి ?

16. పెద్ద మూటతో వచ్చిన అక్బర్, బీర్బల్‌లకు మధ్య సంభాషణ రాయండి.

అక్బర్ : ఏమిటా మూట!

బీర్బల్: నక్షత్రాల లెక్క ప్రభూ!.....

***క్రింది ప్రశ్నలలో ఒకదానికి సృజనాత్మకంగా జవాబులు రాయండి. 1×5=5***

17. చీమ ఆత్మకథ రాయండి.

నేను చీమను. నేను చిన్నగా .....

18. మూడు రోజులు సెలవు కోరుతూ మీ ఉపాధ్యాయునికి లేఖ రాయండి.

www.gsrmaths.in